నవభూమి
జిల్లా అనుబంధం
18 డిసెంబర్,2024 బుధవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in

## దూబగుంట అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీ కాలేజీ నిర్మాణానికి


# మోక్షం ఎప్పుడు

- ట్రిబుల్ ఐటీకాలేజీ సాధన కోసం అన్నిపక్షాలను కూడ కట్టి కాంగ్రెస్ ఉద్యమిస్తుంది
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా





**పామూరు, డిసెంబర్ 17 (నవభూమి)** పామూరు మండలం దూబగుంట గ్రామంలో రెవెన్యూ సదస్సులో ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ నిషేధిత భూములు కనిగిరి నియోజకవర్గంలో అసైన్మెంట్ భూ భూములపై విచారణ జరిపించాలని అలాగే ఒకరి భూముల్ని మరొక పేరు పేరుతో ఆన్లైన్ చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని, ల్యాండ్ గ్యాబ్రింగ్ యాక్ట్ కింద కేసులు పెట్టి జైలుకు పంపించాలని పామూరు మండల తహసిల్దార్ బి.వి. రమణ రావుకు వినతి పత్రం అందజేశారు. దూబగుంట గ్రామంలో 2018 సంవత్సరంలో అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీ కాలేజీ నిర్మాణానికి 208 ఎకరాలు ప్రభుత్వ భూమిలో భూమి పూజ చేసి, పైలాన్ ఆవిష్కరించిన ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూబగుంట గ్రామంలోనే !అక్కడే నిర్మాణం చేయాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాల తో ప్రజాసంఘాల తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని సైదా ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ విషయమై త్వరలోనే అన్ని రాజకీయ పక్షాల తో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని అందరి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత ఉద్యమాన్ని చేపడతామని ఆయన అన్నారు. తెలుగుదేశం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా గ్యాస్ సిలిండర్లు తప్ప రైతులకి రైతు భరోసా 20,000, మహిళలకి 1500, విద్యార్థులకి 15000 రూపాయలు, 20 లక్షల నిరుద్యోగులకు ఉద్యోగాలు, 3000 రూపాయలు నిరుద్యోగ భృతి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, రేషన్ బియ్యాన్ని అక్రమ రవాణా న్ని అరికట్టాలని, బెల్ట్ షాపుల్ని రద్దు చేయాలని, మార్కాపురం కేంద్రంగా పశ్చిమ ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కనిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవరపల్లి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు ఆ విషయం ఇప్పటికీ అతీగతి లేదని ఆయన విమర్శించారు, కనిగిరి నియోజకవర్గం నుండి సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో పామూరు మండల అధ్యక్షులు ఎస్ .మౌలాలి ,పామూరు పట్టణ అధ్యక్షులు షేక్ సుభాని భాష, మండల ట్రెజరర్ షేక్ సాదక్ వలి ,చంద్రశేఖరాపురం మండల అధ్యక్షులు షేక్ హజరత్ ,మండల ఉపాధ్యక్షులు పఠాన్ నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.





# చట్టాలే మహిళకు రక్షణ




**బాపట్ల – నవభూమి** మహిళల రక్షణ చట్టాలు, హక్కుల గురించి ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడం గురించి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆద్వర్యంలో స్థానిక బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల భవనం నందు జిల్లా స్థాయి శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశామని డిబిఆర్సి రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటిశ్వరావు పేర్కొన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ?ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ వేము రామాంజనేయులు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యంలో ఆడబిడ్డలకు వివాహాలు చేయరాదని ప్రతి మహిళ తల్లిగా, భార్యగా, బిడ్డగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించు కుందన్నారు. మన దేశం లో ఆడపిల్లలను రక్షించుకునేందుకు నేటికీ చట్టాల మీద ఆధారపడం దురదృష్టకరమని అన్నారు. నేటి సమాజ అభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో ప్రాముఖ్య మైనదన్నారు. ప్రముఖ న్యాయవాది దగ్గుమల్లి కిరణ్ కుమార్ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి, గృహహింస వ్యతిరేక చట్టం గురించి వివరంగా తెలిపారు. సమాజాభివృద్ధిని ఆ సమాజంలో మహిళల అభివృద్ధితో లెక్కిస్తానని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న మాటలను గుర్తు చేశారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించడం సాధ్యం కాదని అలాంటి ఈ సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షత హేయం అన్నారు. సమాజంలో మహిళల పట్ల లైంగిక వేధింపులు పరిపాటిగా మారాయని వీటిని నివారించేందుకు ఉన్న చట్టాలను మహిళలు అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ గా మహిళల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కే ఉషారాణి,?దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర మహిళా కన్వీనర్ హేమలత, లీగల్ ప్రొటెక్షన్ ఆఫీసర్ పి. మౌనిక, ప్రొటెక్షన్ ఆఫీసర్ జి శ్రీ ప్రియ, హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు తులసి చంద్రశేఖర్, ఐద్వా నాయకురాలు టి సుభాషిని,డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్లు వి భగవాన్‌దాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రైతు సంఘం నేత టిడిపి ప్రముఖులు వెన్నమనేని రాజా జన్మదిన వేడుకలు







**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** మెట్ట గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ టిడిపి జనసేన భాజపా కూటమి విజయవంతానికి కృషి చేసిన గాలాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అక్కిరెడ్డిగూడెం . గంగన్నగూడెం గ్రామాల రైతు సంఘం ముద్దుబిడ్డ గ్రామ ప్రముఖులు వెన్నమనేని రాజా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు. తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోతుకూరి నాని బాబు. గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పూజారి శ్రీనివాసరావు. గంగన్నగూడెం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు. టిడిపి నాయకులు సాయి తేజ బోర్వెల్స్ అధినేత పూజారి రాజశేఖర్ తో పాటు పలువురు టిడిపి నాయకులు వెన్నమనేని రాజా జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మండూరి బుజ్జి గోపాల్. జనసేన టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## మోదమ్మకు బంగారం ,వెండి ఆభరణాలు సమర్పించిన భక్తులు

### తులం బంగారం ,8 తులాల వెండి హారం అమ్మవారికి బహుకరణ



**మాడుగుల డిసెంబర్ 17 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు వెండి ఆభరణాలు,బంగారం విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన జాజి మొగ్గల వరాహమూర్తి లక్ష్మి దంపతుల కుమారులు జాజి మొగ్గల శివ హేమ దంపతులు , జాజి మొగ్గల వాసు శ్రీదేవి దంపతులు , జాజి మొగ్గల నవీన్ చక్రవర్తి లు మోద కొండమ్మ అమ్మవారికి తులం బంగారం , 8 తులాల వెండి హారాన్ని , 5 వేల రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , రాపర్తి సత్యనారాయణ , కలిమి గోపాల్ , పోతిన జగదీష్ ,చింతా వెంకట నారాయణ మూర్తి ,పడాల అప్పల నరసయ్య , ముమ్మిన రమణ బాబు , జాజీ మొగ్గల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణ కాల్వ నీటి వినియోగదారుల సంఘం (డిసి ) చైర్మన్‌గా

# వెలమాటి రాంబాబు ఏకగ్రీవ ఎన్నిక

- కృష్ణ కాలువ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి చైర్మన్‌గా
- మాగంటి నవీన్ చంద్ర బోసు( బన్ను) ఏకగ్రీవ ఎంపిక

**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** దెందులూరు మండల పరిధిలో రైతులకు ప్రజలకు అత్యంత కీలకమైన సాగునీటి వినియోగదారుల సంఘం డిసి ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం దెందులూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇరిగేషన్ అధికారులు ఆధ్వర్యంలో కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ ప్రముఖులు మల్కాపురం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ఉన్న వెలమాటి రామచంద్రరావు (రాంబాబు)ను గోదావరి కాల్వ సాగునీటి వినియోగదారుల సంఘం డీసీ చైర్మన్ గా సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు వెలమాటి రాంబాబును ఏకగ్రీవంగా డీసీ చైర్మన్ గా ఎన్నుకున్నారు. వై చైర్మన్ గా దోసపాడు గ్రామానికి చెందిన దోసపాడు గ్రామ సాగునీటి వినియెగదారుల సంఘం అధ్యక్షులుగా ఉన్న అత్తలూరి చంద్రశేఖర్ ను గోదావరి కాలువ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కృష్ణా కాల్వ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి చైర్మన్ గా జాలిపూడి కాల్వ వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న మాగంటి నవీన్ చంద్ర బోసు (బన్ను) నం గోదావరి కాలువ వినియోగదారుల సంఘం డిసి చైర్మన్ గా ఏకగ్రీవంగా వెన్నుకున్నారు. గోదావరి కాల్వ సాగునీటి వినియోగదారుల డిసి వైస్ చైర్మన్ గా మాదేపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి సాల్మన్ రాజును వై చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డీసీ చైర్మన్ వైస్ చైర్మన్ లను టిడిపి నాయకులు కమ్మ శివరామకృష్ణ బోడేటి మోహన్ బాబు. కస్మర్తి రామకృష్ణ. కొత్త సాంబశివరావు నున్న లక్ష్మణ్ .నేతల రవి. టిడిపి నేత అత్తలూరి శ్రీనివాసరావు. మేడూరు వెంకటేశ్వరరావు గోరింక ఏసోబు. బొల్లే రాము. పలువురు టిడిపి నేతలు వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు









### ఇక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు,

# ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నారు

- అది మర్చిపోయి గతంలో లాగా నిర్లక్ష్యంగా ఉండొద్దు
- రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని సహించేది లేదు
- బండమీదపల్లి రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత
- సీపీ రోడ్లు, గోకులం షెడ్లను ప్రారంభించిన సునీత

**అనంతపురం డిసెంబర్ 17 నవభూమి** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. ఇక్కడ ముఖ్యమంత్రిగా ఉండేది చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యేగా ఉన్నది పరిటాల సునీత అన్నది మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఇష్టానుసారం రైతుల్ని, ప్రజల్ని ఇబ్బందులు పెడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. రాప్తాడు మండలం బండమీదపల్లి పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. రెవెన్యూ అధికారులతో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా మ్యుటేషన్స్, సర్వే సమస్యలతో పాటు రస్తా వివాదాలు, ఆన్ లైన్ లో మార్పులు చేర్పులు, భాగ పరిష్కారాలలో తలెత్తిన వివాదాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని.. ఏదో మొక్కుబడిగా అర్జీలు స్వీకరించాం.. అయిపోయిందన్నట్టుగా ఉండకూడదన్నారు. గ్రామాల్లో రైతులు కూడా చిన్న చిన్న సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అలా కాకుండా ఒక్కసారి పరిష్కారం కాలేదని కోర్టులకు వెళ్తే ఇరువురు నష్టపోతారన్నారు. దీని వలన సమయం వృథా అవుతుందన్నారు. గత ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం వలన సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. ఇక నుంచి రెవెన్యూ అధికారులు ఎక్కడా నిర్లక్ష్యం వహించిన తగిన చర్యలు ఉంటాయన్నారు. భూసమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్ గా ఫోకస్ పెట్టారని.. ఏ చిన్న తప్పును కూడా ఉపేక్షించేది ఉండదన్నారు. ఆన్ లైన్ లో తప్పిదాలను వెంటనే సరిచేయాలన్నారు. గత ప్రభుత్వంలో కక్షపూరితంగా రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని అలాంటివన్నీ త్వరలోనే పునరుద్ధరిస్తామన్నారు. మరోవైపు ఇళ్ల స్థలాలు లేని వారికి కూడా త్వరలోనే పట్టాలు ఇవ్వడంతో పాటు ఇళ్లు కూడా నిర్మించి ఇస్తామన్నారు. గ్రామంలో ధ్యాన మందిరం కోసం స్థలం కావాలని అడిగారని.. అనువైన ప్రాంతంలో ఐదు సెంట్ల స్థలం సేకరించాలని తహసీల్దార్ కు సూచించారు...సీపీ రోడ్లు, గోకులం షెడ్ల ప్రారంభం బండమీదపల్లి గ్రామంలో 25లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. స్థానిక నాయకులు, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణ తీరుపై ఆరా తీశారు. అలాగే 2.30లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లను కూడా ఆమె ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో అభివృద్ధి కార్యక్రమాలు కనిపిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువగా నిధులు తీసుకొచ్చి.. గ్రామాల్లో అవసరమైన పనులు చేపడుతామన్నారు..





# ఘనంగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు

### 200 మందికి దుప్పట్లు దుస్తులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ ఆలపాటి

### దెందులూరు నియోజకవర్గ కార్యాలయం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు







**దెందులూరు డిసెంబర్17 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగలిగే పార్టీ ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని దెందులూరు నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జ్ కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన సందర్భంగా దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం మండూరు గ్రామంలోని దెందులూరు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కేఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలను దెందులూరు నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ ఆలపాటి నరసింహమూర్తి అధ్యక్షతన అంగరంగ వైభవంగా నిర్వహించారు . అనంతరం నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ అలపాటి నరసింహ మూర్తి. జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు. చేతుల మీదగా 200 మందికి దుస్తులను వృద్ధులకు పంపిణీ చేశారు . సందర్భంగా వైఎస్ షర్మిల రెడ్డికి నరసింహమూర్తి. మరియు జిల్లా అధ్యక్షుడు రాజీనాల రామ్మోహన్రావు కేక్ కట్ చేసి జన్మదిన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

# ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశాభివృద్ధి



**మాడుగుల డిసెంబర్ 17 నవభూమి** భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కర్రి వరహాల రాజు. పేర్కొన్నారు. ఇటీవల పెద్దేరు జలాశయ గొట్టివాడ ఎడమ కాలువ చానెల్ నీటి సంఘం వైస్ చైర్మన్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ప్రధాని మోడీ కే దక్కిందన్నారు. అన్ని వర్గాలకు మోడీ సర్కార్ సంక్షేమ ఫలాలు అందిస్తుందని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ , మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. వీటిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కోరారు. కూటమి నాయకులంతా కలిసి కట్టుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. తమను నీటి సంఘం వైస్ చైర్మన్ గా ఎన్నుకున్న రైతులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

### రైతుల సంక్షేమమే లక్ష్యంగా

# డి.సి కమిటీలు పనిచేయాలి

- రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచెయ్యాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్







**అద్దంకి, డిసెంబర్ 17 (నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలోని నాలుగు డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు నేడు ఎన్నిక జరుగగా జె.పంగులూరు మండల డి.సి ఛైర్మన్ గా కుక్కపల్లి ఆంజనేయులు, వైస్ చైర్మన్ గా ధూళిపాళ్ల వీరాస్వామి,అద్దంకి డి.సి ఛైర్మన్ గా బండారుపల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ గా పేరయ్య ,సంతమాగులూరు డి.సి ఛైర్మన్ గా కామాను శ్రీనివాసరావు వైస్ చైర్మన్ గా వల్లెం నరసింహ, కొమ్మాలపాడు డి.సి ఛైర్మన్ గా కంచెటి యలమంద వైస్ చైర్మన్ గా కక్కెర సుబ్బారావు'లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు. కీలకమైన జలవనరులశాఖ గత ప్రభుత్వ హయాంలో రైతులకు దూరమైందని పనుల గుర్తింపు, నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం లేకుండా పోయిందన్నారు. సాగునీటి సంఘాల పునర్జీవంతో రైతుల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టవచ్చని పేర్కొన్నారు. సాగుదారులకు దన్నుగా డి.సి కమిటీలు పనిచేయాలి రైతు ప్రయోజనాలే ధ్యేయంగా పనిచేసే డీసీలు కాల్వకట్టల రక్షణ, బలోపేతం ద్వారా గత ఐదేళ్లుగా పూడిపోయిన పంట కాల్వలు పూడికతీత పనులు చేపట్టి సాగునీరు చివరి భూములకు చేరే విధంగా కార్యాచరణ అమలు చేయాలన్నారు,భారీ వర్షాలు, వరదల సమయంలో కాల్వ కట్టలకు గండి పడకుండా పర్యవేక్షించడం ద్వారా పంట నష్టాన్ని చాలా వరకు తగ్గించవచ్చునని కల్వర్టుల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం చేపట్టడంలో డి.సి కృషి ఎంతైనా ఉంటుందని కొత్తగా ఎన్నికైన సాగునీటి సంఘం డి.సి కమిటీలు రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారి ఆకాంక్షల మేరకు పనిచేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు.

### కలెక్టర్ గారూ.. అంగన్ వాడీ సెంటర్‌కు

# దారి ఏర్పాటు చేయండి

**అమలాపురం .డిసెంబర్17.( నవభూమి జిల్లా ప్రతినిధి)** .అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మామిడి కుదురు మండలం మామిడికుదురు గ్రామంలో అంగన్వాడి సెంటర్ ఎస్టి కాలనీ కోడ్ నెంబర్ 67 అంగన్వాడి సెంటర్ కు వెళ్లి దారి లేక తల్లులు పిల్లలు ఇబ్బంది పడుతున్నారు అదే గ్రామానికి చెందిన రామారావు అనే వ్యక్తి కోవిడ్ టైంలో రాత్రికి రాత్రి దడి కట్టేసి అంగన్వాడికి వెళ్లడానికి దారి లేకుండా చేశాడని దానిని తొలగించి దారిని ఏర్పాటు చేయాలని కోరుతూ అంగన్వాడీ టీచర్ గంటి సూర్యకాంతం అంగన్వాడి పిల్లల తల్లులు సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం సమర్పించారు గర్భిణీలు బాలింతలమైన తాము అంగన్వాడీ కేంద్రానికి పిల్లలను తీసుకువెళ్లడానికి దారేది అని వారు అమాయకత్వంగా అడుగుతున్నారు ఈ సమస్యపై గత ఏడాది అక్టోబర్ 9వ తేదీన అమలాపురం స్పందనలో ఫిర్యాదు చేశామని దాని గురించి మామిడికుదురు విఆర్ఓ ని అడగగా వీఆర్వో సర్వేర్ మీద పెట్టి ఆర్ ఐ నీ అడగగా వీఆర్వోకు తెలుస్తుందని తిరిగి వీఆర్వో మీదకి నెపాన్ని నెట్టివేస్తూ కాలయాపన్ని చేస్తున్నారని అన్నారు దానిపై అసలు ఏం జరిగిందో అని వారు వాస్తవాలు తెలుసుకోగా గతంలో పిల్లల తల్లులు కలెక్టర్ ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు పురస్కరించుకుని విఆర్ఓ ఫిర్యాదు చేసిన వ్యక్తి ఇంటికి వెళ్లి అంగన్వాడి దారి సమస్యను ప్రస్తావించకుండా మీకు లోను వచ్చింది కదా అనే వాళ్ళని అడిగి వాళ్ళ చేత సంతకం పెట్టించుకుని ఫోటో తీసుకుని వెళ్లి స్పందన ఫిర్యాదు పై ఉన్నత అధికారులకు తప్పుడు సమాచారం పంపించాడని ఆరోపించారు. వీఆర్వో .సర్వేలు .కార్యదర్శి. కలసి దారిని ఆక్రమించిన రామారావుకి సపోర్టు చేస్తున్నారని తెలిపారు. రామారావు గతంలో గ్రామకంఠం భూమిని ఆక్రమించుకుని ఇల్లు కట్టాడని దానిని ఆనుకుని జిల్లా పరిషత్ స్థలాన్ని కూడా ఆక్రమించుకుని అంగన్వాడి కి వెళ్లే దారి లేకుండా దడికట్టేసాడని పేర్కొన్నారు అంగన్వాడి సెంటర్ నుంచి ఎదుట లేఔట్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీ ల్యాండ్స్5. లక్షల నిధులు తో అంగన్వాడి కి రోడ్డు వేయకుండా అంగన్వాడీ పేరుతో అక్రమ లేఔట్ కి వేసిన మార్గంలో రోడ్డు వేశారని తెలిపారు. ఇదేమిటని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పట్లేదు చాలా అన్యాయం చేస్తున్నారని అని పేర్కొన్నారు. కాబట్టి ఆ ఏరియా ని ప్రత్యక్షంగా కలెక్టర్ పరిశీలించి తాము అంగన్వాడికి వెళ్లడానికి దారి కల్పించాలని అంగన్వాడీ తల్లులు టీచర్ కోరారు.





# నేడు అయ్యప్పరాజు గూడెంలో క్రిస్మస్ సంతోషం అనే కార్యక్రమం

### పాస్టర్ రవి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు





**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** ప్రతి ఒక్కరూ నిత్యం ఆ ఏసుక్రీస్తుని ఆరాధిస్తూ స్తుతిస్తూ ఆయన నామాన్ని బలపరుస్తూ ఆధ్యాత్మిక చింతనతో పరులకు మంచి సేవ సహాయం చేస్తూ మంచి మార్గంలో ముందుకు వెళ్లాలని పాస్టర్ డి రవి అన్నారు. మంగళవారం అయ్యప్ప రాజు గూడెం శివారు ప్రగతిపురం కాలనీలో పాస్టర్ డి రవి మాట్లాడుతూ 18వ తేదీ అయ్యప్ప రాజు గూడెం గ్రామంలోని యాదవ్ ల పేటలో క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన దైవజనులం ఎం రాజు పాల్గొని వాక్య ఉపదేశం చేస్తారని పాస్టర్ డి రవి తెలిపారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ క్రిస్మస్ ఆనందం అనే కార్యక్రమంలో పాల్గొని ఆ యేసుక్రీస్తు దీవెనలు పొందాలని రవి కోరారు

# అంగన్వాడి కేంద్రాలను సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోండి

### దెందులూరు సెక్టర్ సూపర్వైజర్ చిట్టెమ్మ

**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** అంగన్వాడీ కేంద్రాలను టీచర్లు సక్రమంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని దెందులూరు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ చిట్టెమ్మ అన్నారు . మంగళవారం దెందులూరు మండలంలోని చల్ల చింతలపూడి గ్రామంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను దెందులూరు అంగనవాడి సెక్టార్ సూపర్వైజర్ చిట్టమ్మ పరిశీలించారు విద్యార్థి చిన్నారులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అంగన్వాడీ టీచర్లకు పలు సూచనలు సలహాలను ఇచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాలను చిన్నారులకు గర్భిణీలకు బాలింతలకు అందించి అంగన్వాడీ టీచర్లు సిబ్బంది మంచి పేరు తెచ్చుకోవాలని టీచర్లకు సూపర్వైజర్ చిట్టెమ్మ సూచించారు




# సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

- జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ యం డి ఫరూక్
- ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రముఖులు,నాయకులు
- ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలో భారీ ర్యాలీ







**నెల్లూరు,డిసెంబర్ 17,(నవభూమి)::**నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ ( నుడా ) ద్వారా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ యం డి ఫరూక్ సూచించారు. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ ఆధారిటీ చైర్మన్ గా అభిమానుల కేరింతలు,ఆనందోత్సాహాల మధ్య కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.తొలుత నగరంలోని నర్తకి సెంటర్ నుండి రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ,నెల్లూరు రూరల్ ఎమ్ ఎల్ ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి తోడుగా అశేష అభిమానులు, వేలాది కార్యకర్తలు వెంట రాగా భారీ ర్యాలీగా నుడా కార్యాలయంకు కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి చేరుకున్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, సర్వేపల్లి,ఉదయగిరి,కావలి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి హాజరయ్యారు. అతిధులకు ఘన స్వాగతం పలికిన నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్,నుడా విసి సూర్య తేజ అనంతరం నుడా చైర్మన్ గా కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గతంలో తాను మున్సిపల్ వ్యవహారాల శాఖ మంత్రిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామినయ్యానని అదేవిధంగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల ద్వారా రాష్ట్రంలోని నగరాలు పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అందరి సహకారంతో నెల్లూరు జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని నుడా చైర్మన్ కు సూచించారు. కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కష్టపడినందునే పదవి వరించిందన్నారు.రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధి సాధనే లక్ష్యంగా నుడా పనిచేయాలన్నారు. నుడా పరిధి జిల్లా అంతటా ఉన్నందున అన్ని నియోజకవర్గాల అభివృద్ధి బాధ్యత నుడా చైర్మన్ పై ఉందన్నారు. నుడా అభివృద్ధికి ఏర్పాటుచేసిన మాస్టర్ ప్లాన్ ప్రకారం నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న పట్టణీకరణకు అనుగుణంగా ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలన్నారు. అలాగే టిడ్కో ఇళ్ల సముదాయంలో ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, 21 అర్బన్ అథారిటీలు ఉన్నాయన్నారు. పట్టణ జనాభా 34 శాతం వృద్ధితో ఎప్పటికప్పుడు పెరుగుతుందన్నారు. అందుకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం టౌన్ ప్లానింగ్ అనుమతుల్లో ప్రజలకు అనుకూలమైన విధి విధానాలు రూపకల్పన చేస్తుందని, త్వరలోనే ఖరారు చేసి విడుదల చేస్తామన్నారు.సంపద సృష్టి ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమన్నారు.రాష్ట్రంలోని అన్ని అర్బన్ అథారిటీలకు జాయింట్ కలెక్టర్లను వైస్ చైర్మన్లు గా నియమించామన్నారు. నెల్లూరు నగరానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించి రాష్ట్రంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుటకు తన వంతు కృషి చేస్తానన్నారు.నుడా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఐ లవ్ నెల్లూర్ నినాదంతో పరిశుభ్రమైన, సుందరమైన నెల్లూరు ను తీర్చిదిద్దటానికి,అదేవిధంగా జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుత పదవి కార్యకర్తలు పెట్టిన బిక్ష మాత్రమేనని, ఇందుకు సహకరించిన కూటమి నాయకులకు తన కృతజ్ఞతలన్నారు. అదేవిధంగా పార్టీలకతీతంగా నెల్లూరు జిల్లాకు విశేష సేవలు అందించిన మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆనం వివేకానంద రెడ్డి, మంగమూరి శ్రీధర కృష్ణారెడ్డి, మాగుంట పార్వతమ్మ, అలాగే నాయకులు వెన్నెలకంటి రాఘవయ్య, ఉగ్గాల రాజేశ్వరమ్మ విగ్రహాలను నెల్లూరు నగరంలో ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం చివరలో అగ్రశ్రేణి నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నుడా చైర్మన్ కు ఫోను చేసి తమ శుభాకాంక్షలు అందచేశారు. సీనియర్ మంత్రుల సహకారంతో జిల్లాను మరింత అభివృద్ధి పదంలో నడపాలని శ్రీనివాసులరెడ్డికి సూచించారు. అలాగే కార్యకర్తలకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ సంభాషణ అంతా మైకు ద్వారా ప్రజలందరికీ వినిపించడంతో ఒక్కసారిగా అభిమానుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి, టిటిడి బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పి చైర్మన్ చెంచల్ బాబు యాదవ్, మాజీ ఎం ఎల్ ఎ లు దివి శివరాం, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, ఇతర టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# గోదావరి కాల్వ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి వైస్ చైర్మన్ అత్తలూరి చంద్రశేఖర్‌కు ఘన సన్మానం





**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** దెందులూరు మండల పరిధిలోని పోతునూరు గోదావరి కాలువ సాగునీటి వినియోగదారుల సంఘం డిసి వైస్ చైర్మన్ గా ఎంపికైన పోతునూరు దోసపాడు గోదావరి కాలువ డిసి వైస్ చైర్మన్ అత్తలూరి చంద్రశేఖర్ ను దెందులూరు తాసిల్దార్ సుమతి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దోసపాడు గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోరింక ఏసోబు. టిడిపి సీనియర్ నేత అత్తలూరి శ్రీనివాసరావు. మేడూరి వెంకటేశ్వరరావు. బొల్లె రాము. నేరుసు గంగరాజు. తదితరులు ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన డిసి వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ను ఘనంగా సన్మానించారు

# బట్టు పండు కుటుంబానికి జన సైనికులు ఆర్థిక మరణం జనసేన పార్టీకి తీరని లోటు

**అమలాపురం (నవభూమి)** ఇటీవల రోడ్డు ప్రమాదంలో అశువులు బాసిన జనసేన పార్టీ చేనేత వికాస విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు నాగ పుల్లేశ్వరరావు (పండు) సేవలకు గౌరవార్థం జరిగిన సంతాప సభలో పాల్గొన్న జనసేన పార్టీ క్రమశిక్షణ విభాగం చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ టిడ్క వేములపాటి అజయ కుమార్‌లి గారు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేకరించిన 12 లక్షల రూపాయల విరాళాన్ని బట్టు పండుకుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ నాయకులు నల్లా శ్రీధర్ , యాళ్ళ సతీష్ , కంచిపల్లి అబ్బులు , కల్వకొలను తాతాజీ ,ఇసుకబట్ల రఘుబాబు , అయితాబత్తుల ఉమామహేశ్వరరావు , ఏడిద శ్రీను లింగోలు పండు గారు , ఆకులు సూర్య నారాయణమూర్తి ఆర్డీఎస్ ప్రసాద్ , వీర మహిళ డా.నాగమానస , పడాల నానాజీ ,పరమట చిట్టిబాబు ,మంచెం బాలకృష్ణ ,వాకపల్లి వెంకటేశ్వరరావు , నల్లా వెంకటేశ్వరరావు,నూకల రాజా,గుండుమోగుల శ్రీనివాస్ గారు,సత్తి చిన్నా గారు, గంధం శ్రీనివాస్ గారు,పిల్లా రవి గారు,రంకిరెడ్డి రామకృష్ణ ,కంకిపాటి గోపి గారు , గుర్రం కృష్ణ , గన్నవరపు భాస్కర్ రావు ,నల్లా మూర్తి గారు, బంగారు వెంకనబాబు , కడియం సందీప్,తిక్కా సరస్వతి మంగతాయారు ,పోలి శెట్టి మహేష్ ,వీరు గట్టెం,యాళ్ళ బిందాస్ ,జనసైనికులు,వీర మహిళలు పాల్గొన్నారు



# వేగవరం హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీలో బాలుర విభాగంలో క్రికెట్ పోటీలు

## కాకినాడ జేఎన్టీయూ పరిధిలోని 65 టీమ్‌లతో బాలుర విభాగంలో క్రికెట్ పోటీలు ప్రారంభం








**దెందులూరు డిసెంబర్ 17 నవభూమి** హేలాపూరి ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో చదువుతోపాటు క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దానిలో భాగంగా హేలాపూరి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం లావణ్య అన్నారు. దెందులూరు మండలం గోపన్నపాలెం పంచాయతీ పరిధిలోని వేగవరంలో ఉన్న హేలాపురి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో కాలేజీ ప్రిన్సిపల్ ఎం లావణ్య కళాశాల ఏవో కరుణానిధి అధ్యక్షతన యూనివర్సిటీ స్థాయి బాలుర క్రికెట్ పోటీలను వారు ప్రారంభించారు సందర్భంగా ప్రిన్సిపాల్ లావణ్య మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ వరకు కాకినాడ జేఎన్టీయూ పరిధిలోని యూనివర్సిటీ స్థాయిలో బాలుర విభాగంలో క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని వేగవరంలోని హేలాపూరి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో యూనివర్సిటీ స్థాయి బాలుర క్రికెట్ పోటీల్లో 65 టీంలు పాల్గొన్నాయని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పి క్రికెట్ పోటీలను ప్రిన్సిపాల్ లావణ్య ప్రారంభించారు. వేగవరం హేలాపూరి ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి అన్ని సహాయ సహకారాలు అందించే విధంగా క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకుందని అన్ని రకాల క్రీడలు అభివృద్ధి సంక్షేమానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని హేలాపురి సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ లావణ్య తెలిపారు

# జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మను కలిసిన అసిస్టెంట్ కలెక్టర్

**అనంతపురం డిసెంబర్ 17 నవభూమి** శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ పాలన, నిధుల సమీకరణ వంటి కీలక అంశాలపై అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న అధ్యయనం చేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన అసిస్టెంట్ కలెక్టర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ ని వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బోయ గిరిజమ్మ కూడా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న కి బొకే అందించారు. ఈ కార్యక్రమాలలో జెడ్పీ సీఈఓ లక్కిరెడ్డిపల్లి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# 19న అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



**అనంతపురం డిసెంబర్ 17 నవభూమి** అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. అనంతపూర్ నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్లో సాక్షి ఆఫీస్ దగ్గర నేషనల్ హైవే నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 19వ తేదీన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రక్త దాతలు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల శ్రేణులు, ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని అంబికా ఫౌండేషన్ సభ్యులు పిలుపునిచ్చారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, డిసెంబర్ 17 : నవభూమి** అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ లో అంతర్భాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందరి సమక్షంలో ఆయా ఈవీఎం గోదాము లోపల భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు, భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, తహసిల్దార్ హరికుమార్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, డిప్యూటీ తహసిల్దార్ దివాకర్ రావు, బిజెపి ప్రతినిధి ఈశ్వర్ ప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి మసూద్ వలీ, వైఎస్సార్సిపి ప్రతినిధి శ్రీనివాసులు, బీఎస్పీ అంజయ్య, టిడిపి ప్రతినిధి నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు రైతులు అప్రమత్తంగా ఉండాలి: వ్యవసాయ అధికారి వాసుదేవరావు

**మాడుగుల డిసెంబర్ 17 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు , సాగరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు ఆధ్వర్యం మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వరి పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఆయన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు రోజులు ఉత్తరాంధ్రకు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు.కావున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ రెండు రోజులు రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అబ్దుల్ అజీజ్

### వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అబ్దుల్ అజీజ్

### అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు,అభిమానులు





**నెల్లూరు,డిసెంబర్ 17,(నవభూమి)::**విజయవాడ లోని వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎన్నిక కోసం బోర్డ్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోర్డ్ సభ్యులలో ఒకరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీం అన్సారియ నిర్వహణ అధ్యక్షత వహించి,ఎన్నికల ప్రక్రియను నిర్వహించగా సభ్యులలో ఒకరైన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకున్నారు.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది.వక్ఫ్ బోర్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అబ్దుల్ అజీజ్ కు పలువురు ప్రముఖులు, అభిమానులు శాలువాతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చాలు అందజేసి.. శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ దేవుడు ఆస్తులు కాపాడే బోర్డుకు చంద్రబాబు జీవం పోసారని తెలిపారు.వక్ఫ్ ఆస్తులను కాపాడటమే కాదు.. ఆదాయం సృష్టించి సమాజానికి ఉపయోగపడేలా తన వంతు కృషి చేస్తానన్నారు.వక్ఫ్ ఆస్తులను కాపాడే బాధ్యత ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు,బోర్డ్ పైన ఉందన్నారు.దేవుడి ఆస్తులను కాపాడే బాధ్యత ఇస్తున్నాను జాగ్రత్తగా కాపాడు అని చంద్రబాబు సూచించారని తెలిపారు.బోర్డు స్తంభించడం వల్ల అనేక రోజుల నుంచి నిర్ణయాలు తీసుకోలేకపోయారని,కూటమి ప్రభుత్వంలో నూతన బోర్డుతో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నామని తెలిపారు.వక్ఫ్ బోర్డులో 60వేల ఎకరాల భూమికి గాను 32 వేల ఎకరాలు అంటే 50 శాతం కన్నా ఎక్కువ కబ్జాకు గురైందని విమర్శించారు.ముఖ్యమంత్రి సహాయ సహకారాలతో పవిత్రమైన ఆలోచనలు చేసి అనేక సంస్కరణలు తీసుకొని వస్తామన్నారు.

# ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి:ఎంపిడిఓ

**మాడుగుల డిసెంబర్ 17 నవభూమి** మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మంగళవారం ఎంపిడిఓ కె.అప్పారావు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లితండ్రులు తమ చిన్నారులకు తప్పని సరిగా ఆధార్ చేయించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండాజీ శాంతి , సరోజినీ , దేవి , ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బీవీకి కృతజ్ఞతలు తెలిపిన ఎల్ఎల్సి డీసీ చైర్మన్ ఎన్ గోవర్ధన్ రెడ్డి



**ఎమ్మిగనూరు,డిసెంబరు 17 (నవభూమీ):** పట్టణంలో టిబిపి కాలనీలో ఉన్న ఎల్ఎల్సి కాలువ కార్యాలయంలో నిర్వహించినటువంటి సాగునీటి సంఘం చిన్నకొత్తిలి డిస్ట్రిబ్యూటరీ ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి చెందిన డీసీ చైర్మన్ గా మాజీ ఎంపీపీ చిన్న నరసింహారెడ్డి కుమారుడు ఎన్ గోవర్ధన్ రెడ్డి,వైస్ చైర్మన్ గా కలుగొట్ల నాగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎన్నికైన డీసీ చైర్మన్ ఎం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను సాగునీటి సంఘం చిన్నకొత్తలి డిస్ట్రిబ్యూటరీ డీసీ చైర్మన్ గా ప్రతిపాదించినందుకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే వారు నమ్మకాన్ని చేయకుండా డిస్ట్రిబ్యూటరీ ఛానల్ నుండి రైతులకు సాగునీరు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే నా సహచరులకు నాకు పూర్తిగా సహకరించినటువంటి నందవరం మండలం టిడిపి మండల నాయకులు ముగతి ఈరన్న గౌడ్,మాధవరావు దేశాయి,రైస్ మిల్ నారాయణరెడ్డి, నాగరాజు గౌడ్,ధర్మాపురం గోపాల్,పుష్పవతి,గురురాజ్ దేశాయ్, మాచాపురం ఖాసిం వలి,బండేగురు స్వామి,వెంకట్రామిరెడ్డి,చిన్న రాముడు,హాలహర్వి దావీదు,జగ్గాపురం ఘట్టాల రంగన్న మరియు మండల టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.డబ్ల్యూయుఏ సభ్యులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు.

# వాల్మీకులను ఎస్టి జాబితాలోకి చేర్చాలి

### ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వాల్మీకులు వెనుకబడి ఉన్నారు

### అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం బ్యూరో డిసెంబర్ 19 నవభూమి** ఆర్థికంగా,సామాజికంగా, విద్య పరంగా వెనకబడిన బోయ/ వాల్మీకి కులం ను షెడ్యూలు తెగలలోకి చేర్చాలని దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించాలని పార్లమెంటు సమావేశంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రస్తావించారు. మంగళవారం పార్లమెంటు సమావేశంలో వాల్మీకులు / బోయ కులస్తుల ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నటువంటి షెడ్యూలు ట్రైబ్ లో చేర్చవలసిందిగా తన గలాన్ని మరొకసారి వినిపించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో ఉన్న బోయ కులస్తుల సమస్యను పరిష్కరించాలని, 2017 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినదని, తక్షణమే న్యాయం చేయాలని కోరారు.రామాయణం రచించినటువంటి వాల్మీకి మహర్షి ఎంతో గొప్ప వారిని, వాల్మీకి కులస్తులు 1956 ముందు షెడ్యూలు తెగల్లో ఉన్నారని, 1961 సెన్సస్ ప్రకారం డిప్యూటీ రిజిస్టర్ జనరల్ ఎస్టిలో చేర్చాలని తెలియజేశారు. ఈ కులంలో ఒక శాతం కన్నా తక్కువగా విద్య అర్హతలు ఉన్నారని, ల్యాండ్ లెస్ గా అనేకమంది ఉన్నారని, గతంలోని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సత్యపాల్ కమిటీ తెలియజేసిందని గుర్తు చేశారు. ఈ విషయాన్ని జువెల్ ఓరం కేంద్ర ట్రైబల్ ఎఫైర్స్ మంత్రి , డిప్యూటీ రిజిస్టర్ జనరల్ అధికారులకు కూడా తెలియజేశామని ఎంపీ చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా న్యాయం చేస్తారని గతంలో తెలియజేశారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ మాదిరిగానే, రాష్ట్రం మొత్తం మీద వాల్మీకి కులస్తులను ఒక ప్రాంతంలో బీసీ ,ఇంకో ప్రాంతం ఎస్ టి అని, కాకుండా రాష్ట్రం మొత్తం మీద బోయ/ వాల్మీకులను కేంద్ర ఎస్ టీ జాబితాలో చేర్చాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు పార్లమెంటులో తన వానిని వినిపించారు. కేంద్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని భారత రాజ్యాంగం ప్రకారం,అంబేద్కర్ చెప్పిన విధంగా వెనకబడిన వారికి ఎస్ టి లో చేర్చడం వలన న్యాయం జరుగుతుందని తెలియజేశారు.అదే విధంగా రాష్ట్రంలో ఉన్న వడ్డెరలను ఎస్టీ లుగా గుర్తించాలని కోరారు.

# విద్యుత్తును పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉంది

### జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ త



**నెల్లూరు,డిసెంబర్ 17,(నవ భూమి)::**ప్రజల దైనందిత జీవితంలో నిత్యావసరమైన విద్యుత్తు ను పొదుపు చేయాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ తెలిపారు.జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్ నుండి కస్తూర్బా కళాక్షేత్రం వరకు విద్యుత్ ఉద్యోగులు ఇంధన పొదుపు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ను జాయింట్ కలెక్టర్ కార్తీక్, విద్యుత్ శాఖ ఎస్ ఇ విజయన్ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు గురించి ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.అనునిత్యం ఇంటిలో, కార్యాలయంలో,పరిశ్రమల్లో విద్యుత్ ను అవసరం మేరకే వాడుకోవాలని, అనవసర సందర్భాల్లో విద్యుత్తును ఉపయోగించకుండా ఉండాలన్నారు. ప్రస్తుతం వినియోగిస్తున్న విద్యుత్ ఉపకరణాల స్థానంలో 5 స్టార్ రేటింగ్ కల్గి తక్కువ విద్యుత్తును ఉపయోగించుకునే వాటినే వినియోగించాలన్నారు. తద్వారా విద్యుత్ ఆదా అవుతుందన్నారు.ఈ ర్యాలీలో విద్యుత్ ఉద్యోగులు " విద్యుత్ పొదుపును పాటిద్దాం - నిరంతర కాంతిని పొందుదాం, కరెంటు ఆదా చేద్దాం - భావితరాలకు అందిద్దాం, ఒక యూనిట్ విద్యుత్ ఆదా - రెండు యూనిట్ల విద్యుత్ ఉత్పత్తితో సమానం " అనే నినాదాలతో హోరెత్తించారు.

# వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**బాపట్ల - నవభూమి** బాపట్ల క్రిస్మస్ వేడుకలు బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హెూం నందు క్రిస్మస్ వేడుకలు మంగళవారము ఘనంగా నిర్వహించారు. బాపట్ల జిల్లా వైద్యాధికారి విజయమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ అన్ని మతాలు సమానమేనని, అన్ని మతాల భావాలను గౌరవించు కోవాలని, క్రీస్తు జననం గూర్చి మానవునిగా ఈ లోకంలో పుట్టి మానవుల పాపములు తనమీద వేసుకుని లోక రక్షకుడుగా అవతరించాడని క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితంలో చీకటిపోయి వెలుగులు నింపాలని ప్రార్థించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాండిల్ లైటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో డి.ఐ.ఓ.వెంకటేశ్వర్లు, ఆర్. బి ఎస్.కె. జిల్లా అధికారి డాక్టర్ సౌజన్య, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ కళ్యాణ్ గోపి, డాక్టర్ నితిన్, డాక్టర్ మౌనిక, ఎన్జీవో అధ్యక్షులుపి. నాగేశ్వరరావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలి:ఎండిఓ రాజ్యలక్ష్మి



**కొరిశపాడు, డిసెంబర్ 17 (నవభూమి)** కొరిశపాడు తిమ్మన్నపాలెం, రావినూతల గ్రామాలలోని సచివాలయం నందు మంగళవారం నుంచి స్పెషల్ ఆధార్ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని ఎండిఓ రాజ్యలక్ష్మి తెలియజేశారు. ఈనెల 20వ తేదీ వరకు నాలుగు రోజులపాటు ఆధార్ కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు. మరల 26 నుండి 28 వరకు ఆధార్ కేంద్రాలు నిర్వహణ ఉంటుందని ఎండిఓ రాజ్యలక్ష్మి తెలియజేశారు.ముఖ్యంగా ఆరు సంవత్సరాల వయసులోపు ఎస్టి కులాలకు చెందిన చిన్నారులు కోసం ఆధార్ కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికే అన్ని గ్రామాలలో దండోరా ద్వారా తెలియజేయడం జరిగిందని చెప్పారు.కావున ఆధార్ లో నమోదు కాని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# డోంట్ బి స్మార్ట్ ఆన్ స్మార్ట్ మీటర్స్

## సిపిఐ నేతలు




**బాపట్ల – నవభూమి** ఒక ప్రక్క రాష్ట్రంలో తెలివిగా స్మార్ట్ మీటర్ల బిగిస్తూ పేదల నడ్డి వీరిచే స్మార్ట్ మీటర్ల విధానం అమలు చేయాలని అని ప్రకటనలు చేస్తున్న కూటమి నాయకుల తీరును సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జెల్ది భాగ్య శ్రీధర్ ఖండించారు. బాపట్ల పట్టణం సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో సిపిఐ పార్టీ, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ బిజిలి బాబు సంయుక్త గా సమావేశాని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో అక్రమ లావాదేవీల తో స్మార్ట్ మీటర్ల గృహాల కరెంటు వినియోగదారులకు ఆ మీటర్లను బిగించాలని ఆలోచన పై వామపక్షాలు ఆనాడు వ్యతిరేకించిందన్నారు. తెలుగుదేశం కూడా స్మార్ట్ మీటర్ల ఒప్పందాలను వ్యతిరేకిచినట్లు అదే టిడిపి ప్రభుత్వం ఆ మేటర్ల బిగింపును కొనసాగిస్తుందని గత ప్రభుత్వం విధానాలను కొనసాగిస్తున్న టిడిపి వైసిపికి తేడా ఏంటి అని ప్రజల వాపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఆదాని తో సోలార్ ఎనర్జీ ఒప్పందాలను వైసీపీ ప్రభుత్వం యూనిట్ రూ. 2.49 పైసలకు కొనుగోలు ఒప్పంద చేస్తుందని ఆనాడు గుజరాత్ రాష్ట్రం సోలార్ ఎనర్జీ ఒక యూనిట్ కు రూ. 1.99 పైసలకు మాత్రమే కొనుగోలు చేస్తే 50 పైసలు అదనంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ. 1750 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం పెద్దల చేతుల్లోకి వెళ్లాయన్నారు. అమెరికా దేశం కోర్టులో రెండు కేసులు నమోదైనట్లు కేసులలో జగన్మోహన్ రెడ్డి పేరును ప్రస్తావించి అదానీ తో మాజీ ముఖ్యమంత్రి కలిసిన తర్వతనే సోలార్ ఎనర్జీ ఒప్పందాలు కుదిరాయని ఆనాటి రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి ఇచ్చిందని ఆయన విమర్శించారు. ఈ ఒప్పందంలో ఇంకా రాష్ట్ర ప్రజలపై లక్ష ఇరవై వేల కోట్ల రూపాయల అవినీతి భారం పడుతుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చే ముందు కరెంటు చార్జీలు పెంచబోమని ట్రూ అప్ చార్జీలు పెంచనని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రూ. 15 వేల కోట్ల రూపాయల పైచిలుకు రాష్ట్ర ప్రజలపై భారం మోపుతూ కరెంటు చార్జీలు పెంచుతున్నారని, నిత్యవసర ధరలు తగ్గించాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు ఎత్తివేయాలని దీనిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, పేదల నడ్డి విడిచే విధానాన్ని తెలివిగా వ్యవహరిస్తూ స్మార్ట్ మీటర్ల విధానం, ఈ కరెంటు చార్జీలు తగ్గించే వరకు, స్మార్ట్ మీటర్ల ఒప్పందాలు ఆపే వరకు పోరాడుతుందన్నారు. ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ సెంటర్ నందు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి బక్క రామకృష్ణారెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అంకమ్మరావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు పొట్లూరు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

### తుఫాన్ హెచ్చరికలతో రైతాంగం వరి కోతలు

# వాయిదా వేసుకోవాలి:బాల సరస్వతి

**అమలాపురం. డిసెంబర్ 17.(నవభూమి ప్రతినిధి)**రాబోయే మూడు రోజులు వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు కోన సీమ జిల్లాలో వరి రైతాంగం వరి కోతలు వాయిదా వేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల మేనే జర్ బాల సరస్వతి మంగ ళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధాన్యం రైతులతో సంబంధం ఉన్న విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్లు గ్రామాలలో ప్ర భుత్వం తరఫున ప్రాతినిధ్యం వహించే రెవెన్యూ అధికా రులు, గ్రామపంచా యతీ సెక్రటరీలు రైతులకు అందు బాటులో ఉండి ఇప్పటికే కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని తడవకుండా కాపాడేం దుకు అవసరమైన తార్పాలిన్లు అందించాలన్నారు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వరి రైతులను అప్రమత్తం చేస్తూ వరి కోతలు వాయిదా వేసుకునే విధంగా రైతులను చైతన్య పరచాలని. తుఫాన్ ప్రభావిత జిల్లాలలో కోనసీమ జిల్లా కూడా ఉందని వాతా వరణ శాఖ ప్రకటించిందన్నా రు. కళ్ళల్లో దాన్యం ఆరబెట్టు కున్న రైతులకు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోమని తడవకుండా కుండా చర్యలు తీసు కోమని సూచనలు జారీ చేయాల న్నారు. ప్రస్తుతం కోత కోయని వరి పంట ఉంటే కోతలు వాయిదా వేసుకోమని సలహా ఇవ్వాలన్నారు. వీలైనంత మేరకు సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు ఎక్కడైతే కోతలు పూర్తి కాలేదో ఆ మండలాల తాసిల్దార్లు మండల పరిషత్ అధి కారు లు మండల వ్యవసాయ అధికారులు సమన్వయంతో రైతులకు తగిన సూచనలు ఇస్తూ ధాన్యానికి భద్రత కల్పి స్తూ రైతాంగానికి అండగా నిలిచి భరోసాను ఇవ్వాల న్నారు. జిల్లావ్యాప్తంగా జిల్లాలో ఉన్న 371 రైతు సేవా కేంద్రాల ద్వారా 33 వేల 66 రైతుల నుండి ఒక లక్ష 92 వేల మెట్రిక్ టన్నుల ధాన్యా న్ని ఇప్పటివరకు సేకరించడం జరిగిందని అదేవిధంగా ధా న్యం సొమ్ములు రూ 443 కోట్లు చెల్లించడం జరిగింద న్నారు.

# రాష్ట్రంలో నాలుగు మోడల్ స్మార్ట్ స్కూల్స్

- ◆ నెల్లూరులోని వీఆర్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన మంత్రి, జేసి, కమిషనర్
- ◆ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ





**నెల్లూరుడిసెంబర్ 17,(నవభూమి)::** రాష్ట్రంలో కార్పొరేటర్ పాఠశాలలకు ధీటుగా నాలుగు మోడల్ స్మార్ట్ స్కూల్స్ ను ప్రారంభిస్తామని, అందుకు రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు నగరంలోని వీఆర్ ఉన్నత పాఠశాలను ఆయన జాయింట్ కలెక్టర్ కార్తీక్, కమిషనర్ సూర్యతేజలతో కలిసి పరిశీలించారు. మార్చి 31లోపల వీఆర్ ఉన్నత పాఠశాలను పునః ప్రారంభించి,అన్నీ తరగతులు ప్రారంభిస్తామని నారాయణ తెలిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా విస్మరించిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్‌లు విద్యకు పెద్దపీఠ వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## చైర్మన్ వైస్ చైర్మన్‌లకు ఎమ్మెల్యే సన్మానం



**మాడుగుల డిసెంబర్ 17 నవభూమి** మండలంలో పెద్దేరు జలాశయం గొట్టివాడ ఎడమ కాలువ చానెల్ నీటి సంఘం చైర్మన్ కొట్ని భీము నాయుడు , వైస్ చైర్మన్ కర్రి వరహాల రాజు లను మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మంగళవారం ఘనంగా సన్మానించారు. చోడవరం పట్టణంలో ఎమ్మెల్యే బండారు కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ , వైస్ చైర్మన్ లను మండల కూటమి నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు జనసేన ఇన్చార్జి రాయపురెడ్డి కృష్ణ , టీడీపీ మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు , మండల కార్యదర్శులు ఉండూరు దేముడు తో పాటు టీడీపీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు , మజ్జి లక్ష్మీరావు జనసేన మండల ఉపాధ్యక్షులు ఎమ్.దయ , ముకుంద పురం ఉప సర్పంచ్ తెప్పల శివ కుమారి మాలిబాబు , కూటమి నాయకులు కర్రి మాలిబాబు , టి మధు , బాలిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాలలో పెన్షనర్స్ డే



**బాపట్ల – నవభూమి** పింఛనుదారులు తమ విరామ సమయాన్ని సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ద్వారా ఒంటరితనాన్ని పోగొట్టుకోవచ్చని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ పి.ప్రసూన రాణి తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో నిర్వహించబడిన నాన్ టీచింగ్ పెన్షనర్స్ అసోసియేషన్ నిర్వహించిన పెన్షనర్స్ డే సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె పింఛనుదారులను ఉద్దేశించి మాట్లాడుతూ వృద్ధాప్యం వయసుకే గాని మనసుకు కాదన్నారు. పింఛనుదారులు తేలికపాటి వ్యాయామాల్కైన నడక, యోగ, ప్రాణాయామం చేస్తూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. భీమా శంకరరావు అధ్యక్షత వహించిన ఈ సభలో షేక్ మస్తాన్ వలి, కే.సుబ్బారావు, ఎన్. గురుమూర్తి, జి. ఏసోబు, కే.కమలమ్మ, సిహెచ్.సత్యనారాయణ, కే.సాంబయ్య, కే.బసవయ్య,సామ్సన్ తదితర పింఛనుదారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి. అరవింద్, కొటికలపూడి సోమయ్య, కే.భాస్కరరావు, పి.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఘనంగా పిసిసి షర్మిలరెడ్డి జన్మదిన వేడుకలు



**అమలాపురం. డిసెంబర్17( నవభూమి ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన 0 పురస్కరించుకొని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ . అయితా బత్తుల సుభాషిని ఆధ్వర్యంలో అమలాపురం సర్దార్ భగత్ సింగ్ పురపాలక సంఘ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు తో కేక్ కట్ చేసి షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కోఆర్డినేటర్ సుభాషిని మాట్లాడుతూ తండ్రి బాటలోనే ఆయన ఆశలు అనుగుణంగా తనయురాలు నడవటం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేయటం చాలా అభినందనీయమని ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంమై ముందుకు సాగుతుందని అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు కేకు కట్ చేసి పళ్ళు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సంఘ డిస్ట్రిబ్యూటర్ చైర్మన్‌గా టిప్పు సుల్తాన్



**కౌతాళం( నవభూమి న్యూస్):** మంత్రాలయం తెదేపా ఇన్చార్జి వర్యులు రాఘవేంద్ర రెడ్డి,సీనియర్ నాయకులు ఉలిగయ్య కూటమి పార్టీ నాయకుల సహకారంతో ఎన్నిక... కౌతాళం మండలం నందు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాగునీటి సంఘల ప్రెసిడెంట్లు వైస్ ప్రెసిడెంట్లు మరియు మెంబర్లు డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ గా టిప్పు సుల్తాన్ ,వైస్ చైర్మన్ గా గంగాభవాని ఎన్నుకొన్నారు.దీనికి జడ్పీ సీఈవో నర్స రెడ్డి, ఎల్ఎల్సి .డి ఈ ఈ షఫీ షైఫుల్లా ఎంపీడీవో సుబ్బరాజు అధికారుల ఆధ్వర్యములో బాధ్యత పత్రాలను అప్పగించారు.అనంతరం కూటమి అధిష్టాన నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు చైర్మన్లు. సాగునీటి సంఘం చైర్మన్ టిప్పు సుల్తాన్ మాట్లాడుతూ రైతులకు సాగునీటి అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమములో తెదేపా సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు చందాఖన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సాయిబాబా, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్,పట్టాభి, రైతు సంఘం నాయకులు వెంకటపతి రాజు,హాల్వి సిద్దప్ప,రామలింగ అన్న, కురువ వీరేశ్, డాక్టర్ రాజనందు, తెలుగు యువత నాయకులు సురేష్ నాయుడు, జనసేన మండల నాయకులు రామాంజినేయులు,బిజెపి నరసింహులు,నబీ,తిక్కయ్యా, సన్నప్ప,శ్రీధర్, ఈరన్న,మారెప్ప,కర్రే బసన్నా గౌడ్,సర్పంచ్ మల్లయ్య,బసవరాజు, మాధవ రెడ్డి, గిరి,ముకన్న, ఈరాన్న,చిన్న సిద్దయ్య,పూజారి,రెనప్ప,గోపాల్, ఈరన్న, నరసప్ప సార్,గోవిందు, ఉసేన్,పకిరయ్య, సురేష్, లక్ష్మయ్య మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# చనిపోయిన సర్పంచ్ మాల నరసప్ప కుటుంబానికి అండగా ఉంటాం: వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి ప్రదీప్ రెడ్డి



**కౌతాళం డిసెంబర్ 18. (నవభూమి న్యూస్ ):**కౌతాళం మండలం బదినేహాల్ గ్రామంలో వైయస్సార్ సర్పంచ్ మాల నరసప్ప గుండెపోటుతో మరణించడం జరిగింది. వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి ప్రదీప్ రెడ్డి చనిపోయిన సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిచారు. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సర్పంచ్ కుటుంబానికి 25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే బదినేహాల్ వైఎస్ఆర్సిపి బి. రవీందర్ రెడ్డి మరియు నాకేష్ రెడ్డి వారి కుటుంబాన్నికి 20,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైఎస్ఆర్ సర్పంచ్ మాల నరసప్ప కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి హామీ ఇచ్చారు.

# గల్ఫ్ చెర నుంచి బయటపడిన మహిళ

**రామచంద్రపురం-నవభూమి:** ఏజెంట్ మాటలు నమ్మి మోసపోయిన కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది కర గ్రామానికి చెందిన గల్ఫ్ బాధితురాలు గంటా దీప్తి ఎట్టకేలకు స్వగ్రామానికి చేరింది. భర్త, పిల్లల వైద్యానికి అవసరమైన డబ్బు కోసం ఏజెంటు కేతా శ్రీనివాస్ ద్వారా దీప్తి బహ్రెయిన్ వెళ్లింది. అక్కడ అక్టోబరు 24న ఓ ఇంట్లో పనికి చేరింది. చిన్న ఇంట్లో పని అనిచెప్పి నాలుగు అంతస్తుల భవనంలో వెట్టి చాకిరీ చేయిస్తూ చిత్ర హింసలకు గురిచేశారు. సరైన తిండి కూడా పెట్టకుండా నిర్బంధించారు. దీంతో దీప్తి తీవ్ర అనారోగ్యానికి గురైంది. తనను చెర నుంచి విడిపించాలని మంత్రి సుభాషకు వీడియో సందేశం పంపింది. ఆయన స్పందించి మంత్రి లోకేశ్, బహ్రెయిన్‌లో ఏపీ నాన్‌రెసిడెన్షియల్ తెలుగు సొసైటీకి చెందిన శివకుమార్ ద్వారా సౌదీలోని ఇండియన్ ఎంబసీతో మాట్లాడారు.

# రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట

- అర్చకులకు రూ.15వేలు, వేద విద్యార్థులకు రూ.3వేలు సంభావన
- దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- త్వరలో 250 వేదపండితుల పోస్టుల భర్తీ
- ఆలయాల్లో ధూపదీప న్కైవేద్యాలకు రూ.5వేలు





**నెల్లూరు,డిసెంబర్ 17,(నవభూమి):**:రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి, హిందూ ధర్మ పరిరక్షణకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.నెల్లూరు నగరంలోని రంగనాథస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కార్యాలయాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి,జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆలయాలను పూర్తిగా విస్మరించిందని, తమ ప్రభుత్వ హయాంలో ఆగమ శాస్త్రాలను గౌరవిస్తూ ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టామన్నారు. అందులో భాగంగానే నెల్లూరు నగరంలో 85 లక్షల రూపాయలతో సహాయ కమిషనర్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించామన్నారు. త్వరలోనే మొదటి అంతస్తు నిర్మాణ పనులను కూడా దేవాదాయశాఖ నిధులతో పూర్తి చేస్తామని చెప్పారు.రంగనాథస్వామి ఆలయ ఘాట్ నిర్మాణ పనులను కూడా పూర్తి చేసేందుకు మంత్రి నారాయణ దృష్టి పెట్టినట్లు చెప్పారు. వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధికి కూడా చర్యలు చేపడ్తామన్నారు.నెల్లూరు నగరంలోని అనేక ప్రముఖ ఆలయాలను త్వరలో తాను, మంత్రి నారాయణ కలిసి పరిశీలించి ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇటీవల శృంగేరి పీఠాధిపతి వారు జిల్లాలో పర్యటించి అనేక ఆలయాలను సందర్శించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని మంత్రి చెప్పారు.త్వరలోనే సోమశిల సోమేశ్వరాలయ నిర్మాణ పనులు మొదలుకానున్నట్లు చెప్పారు. నెల్లూరు నగరాన్ని అధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్న మంత్రి, దేవాదాయశాఖలో అనేక హామీలు నెరవేర్చినట్లు చెప్పారు.ప్రధానంగా గతంలో ధూపదీప న్కైవేద్యాలకు రూ.5వేలు ఇస్తుండగా 5400 ఆలయాల్లో ఒక్కొక్క ఆలయానికి ప్రస్తుతం రూ.10వేలు ఇస్తున్నామని,అర్చకులకు గతంలో రూ.10వేలు వేతనం ఇస్తుండగా తమ ప్రభుత్వం రూ.15వేలు ఇస్తుందని,వేద విద్యార్థులకు రూ.3వేలు సంభావన అందించి వేదవిద్యను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి చెప్పారు.అన్ని ఆలయాలకు త్వరలోనే పాలక మండళ్లను నియమిస్తామని,ఇందులో ఒక నాయీ బ్రాహ్మణుడు,బ్రాహ్మణులకు స్థానం కల్పించనున్నట్లు చెప్పారు.వేదాలు,ఆగమ శాస్త్రాలను తూచా తప్పకుండా పాటిస్తూ సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు తమ ప్రభుత్వం కంకణబుద్ధుల్కై పనిచేస్తుందని మంత్రి చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, కావలి, ఉదయగిరి, వెంకటగిరి ఎమ్మెల్యేలు దగుమాటి కృష్ణారెడ్డి,కాకర్ల సురేష్, కురుగొండ్ల రామకృష్ణ,దేవాదాయశాఖ అధికారులు,అర్చకులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్కారు వారి బడిలో సర్కస్ చేస్తున్న విద్యార్థులు

## హెచ్ఎం నిర్లక్ష్యం - విద్యార్థులు విన్యాసాలు







**కావలి, నెల్లూరు జిల్లా, డిసెంబర్ 17, నవభూమి :** సర్కారు బడిలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు సర్కస్ చేస్తూ ఆనందిస్తున్నారు. కానీ ఉపాధ్యాయులు మాత్రం... పడితే విరిగేది వాళ్ళ ఎముకలే కదా అనుకున్నారేమో పాపం పిల్లలను ఏ మాత్రం పట్టించుకోక వదిలేసారు. పైగా ఆ రోజు క్లాస్ టీచర్ రాలేదు, ఇన్చార్జ్ హెచ్ఎం ఉన్నట్లుంది. దీంతో ఆ క్లాస్ లోకి ఏ ఉపాధ్యాయుడు వెళ్ళలేదు. దీంతో పిల్లలు ఆడుకుంటూ, బెంచీలు ఎక్కి ఎగిరి గంతులేస్తూ కనిపించారు. వాళ్ళు చేస్తూన్న ఫీట్లు చూస్తే ఆశ్చర్యం వెలుస్తుంది. పెద్ద పెద్ద అనుభవాలు ఉన్నవారు చేస్తున్నట్లుగా, సర్కస్ లో చేస్తున్నట్లు గాల్లో ఫల్టీలు కొట్టారు. దీంతో చూసినవారికి ఇది పాఠశాలో లేక సర్కస్ సెంటరో అని అర్థం కాలేదు. ఉపాద్యాయులు క్లాస్ రూమ్ లోకి సమయానికి రాకపోతే పిల్లలు అల్లరితో పాటు ప్రమాదకరమైన ఫీట్లు చేస్తున్నారు. ఆ సందర్భంలో జారితే?... అసలే ఈ స్కూలుకు వచ్చేవారంతా పేద, మద్య తరగతికి చెందిన వారే. ప్రమాదం జరిగితే తల్లిదండ్రుల పరిస్థితి ఏమిటని కొందరు ఆందోళన చెందుతున్నారు. ఉపాధ్యాయుల మీద ఎంతో నమ్మకంతో మా పిల్లలను స్కూలుకి పంపిస్తే చదువులు ఎలాగూ రావడం లేదు కనీసం క్రమశిక్షణ అయినా నేర్పిస్తారనుకుంటే ఉపాధ్యాయులు పట్టించుకోకుండా వదిలేశారని కొందరు తల్లిదండ్రులు గగ్గోలు పెడుతున్నారు.

ఉపాద్యాయులంటే భయము లేదు ఒకప్పుడు క్లాస్ రూమ్ లోకి టీచర్ వస్తుంటే విద్యార్థులు భయపడేవారు. కారణం వారు సమయానికి క్లాసుకి రావడం, హృదయ పూర్వకంగా విద్య నేర్పించడం చేసేవారు. కానీ ఇప్పటి ఉపాధ్యాయులు కొందరు జీతం కోసమే స్కూలుకి వస్తారని విద్యార్థులను పట్టించుకోవడంలేదని కొందరు తల్లిదండ్రులు విమర్శలు చేస్తున్నారు. పిల్లలకు విద్య నేర్పించకపోగా ఎంత చెప్పినా వారు చదవరని విద్యార్థులపైనే సాకులు చెప్పి చాలా మంది ఉపాద్యాయులు తప్పుకుంటున్నారని కొందరు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కనీసం మా పిల్లలకు విద్య నేర్పించేలాగ చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుచున్నారు.

హెచ్ఎం వివరణ: విషయం తెలుసుకున్న హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ బై మా జిల్లా కో-ఆర్డినేటర్, మండల కో-ఆర్డినేటర్, లీగల్ అడ్వైజర్, నవభూమి ప్రతినిధి హెచ్ ఎంని వివరణ కోరగా అడిగిన దానికి సమాదానం లేకుండా మా పాఠశాలకు ఎందుకు వచ్చారు!? ఏం పని!? మా స్కూల్ ఫొటోలు దేనికి!? మీకు దమ్ము ధైర్యం ఉంటే స్కాం చేస్తున్న రాజకీయ నాయకులు ఉన్నారు వాళ్ళ పైన చూపించండి మీ ప్రతాపం అంటూ... ఇన్ చార్జి హెచ్ఎం సంబంధం లేని మాటలతో గెలిచిన ఓడిపోయిన నాయకులందరి పేర్లు చెప్పారు. వాళ్ళు ఏమేమి స్కాంలు చేసారో ఒక్కొక్కటిగా ఆయన పూర్తి చేయకుండా కొంత, కొంత మాత్రమే వివరించారు. వాళ్ళ వల్ల ఎంత నష్టపోయాడో బాధను వ్యక్త పరిచారు. స్కూల్ విజిటర్స్ బుక్ లో వ్రాస్తానని లీగల్ అడ్వైజర్ అడిగితే... వచ్చి వెళ్ళినట్లు మాత్రమే వ్రాయమని కోరారు. మేము చూసిందే రాస్తాము అంటే.. సిబ్బంది అలా వద్దని చెప్పి బుక్ లోపలకు తీసుకెళ్ళటం వారి నిజాయితీకి అద్దం పడుతోంది.

**హెచ్ఎం మేడమ్ వివరణ** జరిగిన విషయం అంతా తెలుసుకున్న ఆమె నేను డ్యూటీలో లేనపుడు ఎందుకు వచ్చారని చరవాణి ద్వారా నిర్లక్ష్యంగా ప్రశ్నించారు.

మా స్కూల్ కి నేను లేనప్పుడు రాకూడదు. నేను ఉన్నప్పుడే రావాలని చెప్పడం వారు పిల్లలకు నేర్పించే క్రమశిక్షణకు దర్పణం పడుతుంది.